హరహర మహాదేవ.. శంభో శంకర



కోదాడఅర్బన్ : శ్రీపార్వతీసహిత అమరలింగేశ్వరస్వామి ఆలయంలో పరమశివునికి అభిషేకం చేస్తున్న పూజారి



మోతె : సంగమేశ్వర ఆలయం వద్ద..



నేరేడుచర్ల : సోమప్ప ఆలయంలో బారులు దీరిన భక్తులు



నేరేడుచర్ల : సోమప్ప ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎంపీ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



గరిడేపల్లి : ఎమ్మెల్యే దంపతులకు జ్ఞాపిక అందజేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు



చిలుకూరు శివాలయం వద్ద అన్నదానం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్



మునగాల : తాడువాయి శివాలయంలో పూజలు చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకుడు శశిధర్‌రెడ్డి



కోదాడరూరల్ : కాపుగల్లులో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి



హుజూర్‌నగర్‌రూరల్ : బూరుగడ్డ శివాలయంలో..

చిలుకూరు : ప్రతిఒక్కరూ భక్తిభావం కలిగి ఉండాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శివరాత్రిని పురస్కరించుకొని చిలుకూరులోని శివాలయంలో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానాన్ని ప్రారంభించారు. అదేవిధంగా దూదియాతండాలో శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమాంబ లోక కల్యాణ మహోత్సవాన్ని అర్చకులు, భక్తులు ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ నాయకులు, పూజారి బ్రహ్మయ్యచారి, భక్తులు పాల్గొన్నారు.

సోమప్ప ఆలయానికి పోటెత్తిన భక్తులు

నేరేడుచర్ల : మండలంలోని బురుగులతండా వద్ద గల సోమప్ప సోమేశ్వరస్వామి ఆలయానికి మహాశివరాత్రి సందర్భంగా శనివారం భక్తులు పోటెత్తారు. రాష్ట్ర నలుమూల నుంచి కుటుంబ సమేతంగా తరలివచ్చిన భక్తులు మూసీ నదిలో స్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకున్నారు. ఎంపీ నలమాద ఉత్తమ్‌కుమార్, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి దంపతులు, తెలంగాణ అమరుడు దాసోజు శ్రీకాంతాచారి తల్లి దాసోజు శంకరమ్మలు శివలింగానికి అభిషేకం చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంపీ, ఎమ్మెల్యే దంపతులకు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసశాస్త్రి, ఆలయ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌రావులు స్వాగతం పలికి, సత్కరించారు. కాగా కాశీ నుంచి ఆలయంలో ప్రతిష్ఠించేందుకు తీసుకొచ్చిన శివలింగాలకు భక్తులు అభిషేకం నిర్వహించారు. ఆలయం వద్ద వాసవీ, వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో భక్తులకు తాగు నీరు, మజ్జిగ పంపిణీ చేశారు. నేరేడుచర్ల ఎస్‌ఐ నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ లకుమళ్ల జ్యోతి, మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, వైస్ చైర్మన్ చల్లా శ్రీలతారెడ్డి, వైస్ ఎంపీపీ తాళ్లూరి లక్ష్మీనారాయణ, బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, తహసీల్దార్ సరిత, ఆర్‌ఐ ప్రవీన్‌కుమార్, ఎంపీటీసీలు ఎల్లబోయిన లింగయ్య, నాగవేణి, శ్రీలక్ష్మి, స్వప్న, సర్పంచ్‌లు రోజానాగునాయక్, రమణనగేష్, నాయకులు సుదర్శన్, శ్రీనివాస్ తదితరులున్నారు.

కీతవారిగూడెంలో ఎమ్మెల్యే పూజలు

గరిడేపల్లి : మండలంలోని కీతవారిగూడెంలో గల శ్రీపార్వతీసమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో శివరాత్రి సందర్భంగా శనివారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా పోనుగోడు, గరిడేపల్లిలోని శివాలయాలకు భక్తులు పోటెత్తి పూజలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఆలయ కమిటీ చైర్మన్ కొంగర శ్రీనివాస్, సభ్యులు, అర్చకులు భద్రయ్యశర్మ, శ్రీరామశర్మ, కడియం స్వప్న, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, కేఎల్‌ఎన్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ చల్లా శ్రీలతారెడ్డి, సర్పంచ్ జ్యోతిరామారావు, నాయకులు అనంద్‌బాబు, నాగరాజు, వెంకటేశ్వర్లు, అంజి, నరేష్, బక్కయ్య, సోమయ్య తదితరులు ఉన్నారు.

మునగాల : మండలంలోని శివాలయాల్లో శనివారం మహాశివరాత్రి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దీంతో ఆలయాలు హరహర మహాదేవ శంభో శంకర, ఓం నమః శివాయ నామస్మరణతో మారుమోగాయి. మండల కేంద్రం శివారులోని చెరువుగట్టు శివాలయం, తాడువాయిలో గల శ్రీభ్రమరాంబిక మల్లికార్జునస్వామి, మండల కేంద్రంలో గల శ్రీరామలింగేశ్వర హనుమాన్ దేవాలయం, రేపాల శివాలయంలో శివపార్వతుల కల్యాణాన్ని అర్చకులు వైభవంగా నిర్వహించారు. చెరువుగట్టు శివాలయంలో సుమారు రెండు వేల మందికి అన్నదానం చేశారు. తాడువాయిలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ చైర్మన్ గరిణె కోటేశ్వరరావు ప్రారంభించారు. తాడువాయి శివాలయంలో బీఆర్‌ఎస్ నాయకుడు కన్మతరెడ్డి శశిధర్‌రెడ్డి, కోదాడ మాజీ ఎమ్మెల్యే పద్మావతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంపీపీ ఎలక బిందు, జెడ్పీటీసీ ప్రమీల, ఎంపీటీసీలు కాసర్ల కలమ్మ, ఉప్పుల రజిత, వైస్ ఎంపీపీ బుచ్చిపాపయ్య, సొసైటీల చైర్మన్లు సత్యనారాయణ, సీతారాములు, సర్పంచ్‌లు ఉపేందర్, సంజీవ పాల్గొన్నారు.

బూరుగడ్డ ఆలయంలో..

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీ నల్లకట్ట సంతాన సమేత శంభులింగేశ్వరస్వామి, శ్రీ సంతాన నాగేంద్ర సహిత పార్వతీరామలింగేశ్వరస్వామి ఆలయాల్లో మహా శివరాత్రి వేడుకలను శనివారం వైభవంగా నిర్వహించారు. అలాగే శ్రీ ఆదివరాహ లక్ష్మీనర్సింహవేణుగోపాలస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఆలయాల చైర్మన్లు చిమట సైదులు, కొత్త నాగరాజు, సర్పంచ్ షేక్ సలీమారంజాన్, మాజీ సర్పంచ్ రాధికాఅరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్, ధర్మకర్తలు కాసాని గోపాల్, సైదులు, సైదమ్మ, భక్తులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : పట్టణ ప్రజలు మహాశివరాత్రి పర్వదినాన్ని శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేయించారు. పూజారులు స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి నిరాజన మంత్రపుష్పం అనంతరం తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. భీమలింగేశ్వస్వామి ఆలయంలో ఎమ్మెల్యే సైదిరెడ్డి రజిత దంపతులు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పూజారులు, పురప్రముఖులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

మఠంపల్లి : మండలంలో శివరాత్రి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మఠంపల్లి, మట్టపల్లి, చౌటపల్లి, పెదవీడు, తదితర గామాల్లో ఉదయం నుంచే భక్తులు ఆలయాల్లోని స్వామివార్లను దర్శించుని పూజలు చేశారు. యాతవాకిల్ల శివాలయంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, అర్చకులు పాల్గొన్నారు.

నడిగూడెం : మండల వ్యాప్తంగా గల శివాలయాల్లో శనివారం మహాశివరాత్రి వేడుకలను భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

సంగమేశ్వర ఆలయంలో..

మోతె : మండలంలో శనివారం మహాశివరాత్రి వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. కూడలి సంగమం వద్ద భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి సంగమేశ్వర ఆలయంలో పూజలు నిర్వహించారు. సిరికొండ, నామవరం, రాఘవాపురం గ్రామాల్లోని శివాలయాల్లో భక్తులు పూజలు చేశారు. సర్పంచ్ పానుగోటి నర్సింహారావు, నిర్వాహకులు రోహిత్, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడిన శైవక్షేత్రాలు

కోదాడఅర్బన్ : శివరాత్రి పర్వదినం సందర్భంగా శనివారం కోదాడలోని శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. హుజూర్‌నగర్ రోడ్డులోని శ్రీపార్వతీసహిత అమరలింగేశ్వరస్వామి ఆలయంలో అర్చకులు దివాకర్‌శర్మ, వివేక్‌శర్మల ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకం, పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామివారికి రుద్రహోమం, మహాపూర్ణాహుతి నిర్వహించారు. తదనంతరం సాయంత్రం 7 గంటలకు ఎదుర్కోళ్ల మహోత్సవం అనంతరం కల్యాణం నిర్వహించారు. అభిషేక కార్యక్రమాల్లో ఆర్డీఓ లక్కినేని కిశోర్‌కుమార్ కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో రిషీ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జే.శ్రీనివాసశర్మ, చల్లా రామ్మూర్తి, బొలిశెట్టి కృష్ణయ్య, సట్టు నాగేశ్వరరావు, లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు.

శ్రీ కోదండరామాలయంలో..

పట్టణంలోని శ్రీ కోదండరామాలయంలో శ్రీఅన్నపూర్ణ సమేత బోళా లింగేశ్వరుడికి అర్చకుడు సుబ్రహ్మణ్యశర్మ ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అదేవిధంగా వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో కాశీ విశ్వేశ్వరుడికి భక్తులు సయ్యంగా అభిషేకం చేసుకున్నారు. ఆయా ఆలయాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా రెవెన్యూ, పోలీస్ శాఖ, ఆలయ కమిటీలు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

శివనామస్మరణతో మారుమోగిన ఆలయాలు

కోదాడరూరల్ : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శనివారం మండలంలోని శివాలయాలు శివనామస్మరణతో మారుమోగాయి. కాగా కాపుగల్లులో గల వీరభద్రస్వామి కల్యాణ మహోత్సవాన్ని గ్రామస్తులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే ఎస్.పద్మావతిరెడ్డి, ఎంపీపీ చింత కవితారాధారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కాసాని వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ చైర్మన్ నంబూరి సూర్యం, తొండపు సతీష్, తూమాటి వరప్రసాద్‌రెడ్డి, రేవూరి వెంకటాచారి, కాసాని రామారావు, వీరయ్య, రాజు, సుధాకర్ ఉన్నారు.



హుజూర్‌నగర్ : పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే సైదిరెడ్డి దంపతులు



కోదాడరూరల్ : అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ కవిత



హుజూర్‌నగర్‌రూరల్ : వేణుగోపాలస్వామి ఆలయంలో..



మఠంపల్లి : యాతవాకిల్ల శివాలయంలో అన్నదానం చేస్తున్న నిర్వాహకులు



కోదాడఅర్బన్ : అమరలింగేశ్వరస్వామి ఆలయం వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు



నేరేడుచర్ల : సోమప్ప ఆలయంలోని నాగుల పుట్ట వద్ద పూజలు చేస్తున్న మహిళలు



కోదాడఅర్బన్ : అమరలింగేశ్వరస్వామి ఆలయం వద్ద స్వామివారి దర్శనం కోసం బారులు దీరిన భక్తులు

క్లుప్తంగా

నేడు హుజూర్‌నగర్‌కు హైకోర్టు న్యాయమూర్తి

హుజూర్‌నగర్ : తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పోర్టు పోలియో జడ్జి డాక్టర్ రాధారాణి ఆదివారం హుజూర్‌నగర్ న్యాయస్థానాన్ని పరిశీలించనున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాముల రాంరెడ్డి, అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావులు శనివారం తెలిపారు. ఇటీవల హుజూర్‌నగర్‌కు అదనపు జిల్లా కోర్టు మంజూరైన నేపథ్యంలో నూతన కోర్టు ప్రారంభ ఏర్పాట్లను ఆమె స్వయంగా పరిశీలించనున్నట్లు చెప్పారు. న్యాయమూర్తికి స్వాగతం పలకడానికి ఏర్పాట్లు చేశామని న్యాయవాదులు, న్యాయశాఖ సిబ్బంది విధిగా హాజరు కావాలని వారు కోరారు.

నర్సింహులగూడెం వాసికి ఏపీఆర్‌సెట్‌లో 9వ ర్యాంకు



కాంపాటి విజయ్

మునగాల : మండలంలోని నర్సింహులగూడెం గ్రామానికి చెందిన కాంపాటి విజయ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రీసెర్చ్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (ఏపీ ఆర్‌సెట్-2022) లో రాష్ట్ర స్థాయిలో అర్థశాస్త్రం విభాగంలో 9వ ర్యాంకు సాధించాడు. దీంతో శుక్రవారం నిర్వహించిన వెబ్ కౌన్సిలింగ్‌లో నాన్ లోకల్ కోటాలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం గుంటూరులో విజయ్ పీహెచ్‌డీలో ప్రవేశం పొందాడు.

ఆలయ అభివృద్ధికి విరాళం



విరాళం అందజేస్తున్న వెంకట్

నడిగూడెం : మండల పరిధిలోని రత్నవరంలో గల శ్రీసీతారామస్వామి ఆలయ అభివృద్ధికి అదే గ్రామానికి చెందిన పోలంపల్లి రామకోటయ్య కుమారులు పోలంపల్లి వెంకట్, పోలంపల్లి సైదిబాబు రూ.50 వేలు విరాళాన్ని శనివారం అందజేశారు. దాతలు ఆలయ నిర్మాణ సమయంలో రూ.1.70 లక్షలు ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ పగడాల పద్మ, గ్రామ పెద్దలు పోలంపల్లి వెంకటేశ్వర్లు, వీరబాబు, సోమ శ్రీనివాసరావు, రామిని శ్రీరామ్‌రెడ్డి, కాసాని శ్రీనివాసరావు, పోలంపల్లి నర్సింహారావు, పాల్గొన్నారు.

రక్త నమూనాలు సేకరణ

మునగాల : మండలంలోని కలకోవలో శుక్రవారం రాత్రి రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఫైలేరియా సర్వే, వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. వైద్య సిబ్బంది ఐదు బృందాలుగా ఏర్పడి 500 మంది నుంచి రక్త నమూనాలు సేకరించి జిల్లా ఫైలేరియా ల్యాబ్‌కు పంపించినట్లు వైద్యాధికారి శ్రీశైలం తెలిపారు. కాగా ఈ సర్వేను డిప్యూటీ డీఎంహెచ్‌ఓ ఎండీ.నిరంజన్ పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ కొంపెల్లి సుజాత, ఎంపీటీసీ గన్నా భవాని, మలేరియా జిల్లా అధికారి షాబుద్దీన్, మలేరియా సబ్ యూనిట్ అధికారి అంజయ్య, హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాస్, నోడల్ పర్సన్ లింగం రామకృష్ణ, కవిత, మధుకర్, లింగయ్య, సురేష్, ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

విక్టోరియాకు నివాళి



విక్టోరియా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

గరిడేపల్లి : మండలంలోని కల్మలచెరువు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మీసాల యోహాన్ సతీమణి మీసాల విక్టోరియా అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం ఎంపీ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట నాయకులు త్రిపురం అంజన్‌రెడ్డి, మూలగుండ్ల సీతారాంరెడ్డి, పైయిడిమర్రి రంగనాథ్, కటికం రమేష్, సైదిరెడ్డి, గుండ్ల సత్యనారాయణరెడ్డి, కృష్ణారెడ్డి, కృష్ణప్రసాద్, సందీప్, పరమేష్, నర్సిరెడ్డి, విజయ్, జానకమ్మ, అనీల్‌రెడ్డి తదితరులున్నారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ



కరివిరాలలో సత్యం కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

నడిగూడెం : మండల పరిధిలోని కరివిరాల గ్రామానికి చెందిన పోలీస్ సీఐ గుమ్మడిదల సత్యం తల్లి నాగమ్మ (65) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో శనివారం టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, కోదాడ మాజీ ఎమ్మెల్యే ఎస్.పద్మావతిరెడ్డి సత్యం కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఆమె వెంట ఆ గ్రామ సర్పంచ్ గుర్రం నీలిమా గాంధీ, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు మిడిదొడ్డి శ్రీను, మాజీ సర్పంచ్ రణబోతు నర్సిరెడ్డి, నాయకులు ఏపూరి సుదీర్, మోసిన్, వీరారెడ్డి, విశ్వనాధరెడ్డి, వెంకన్న, జానీ, శ్రీను తదితరులు ఉన్నారు.

అలరించిన 'బాలనాగమ్మ' నాటకం



యాతవాకిల్లలో బాలనాగమ్మ నాటకం ప్రదర్శిస్తున్న కళాకారులు

మఠంపల్లి : మండలంలోని యాతవాకిల్లలో స్థానిక శ్రీవేంకటేశ్వర నాట్య కళామండలి ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి నుంచి శని వారం తెల్లవారుజాము వరకు ప్రదర్శించిన చారిత్రక, జానపద, పౌరాణిక, పద్యనాటకం అలనాటి 'బాలనాగమ్మ' నాటకం ప్రేక్షకులను విశేషంగా అలరించింది. తెలంగాణ, ఆంధ్రా ప్రాంతానికి చెందిన సీనియర్ రంగస్థల కళాకారులు ఆద్యంతం అలరింపజేశారు. మాయల పకీరు, కార్యవర్ధి, బాలవర్ధి, బాలనాగమ్మ, పులిరాజు, తిప్పడు, తలారిరాముడు, సంగు, లచ్చి, మంజరి పాత్రలలో పాటలు, పద్యాలతో రంజింపజేశారు. కాగా ఈ నాటకాన్ని సర్పంచ్ కోలాహలం లక్ష్మీనరసింహరాజు ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణంరాజు, నాగయ్యయాదవ్, హార్మోనిస్టు వినాయకరాజు, కళాకారులు ఎస్‌కే సైదులు, ఉప్పు కృష్ణ, సతీష్‌పాల్, ధర్మయ్యగౌడ్, రామారావు, శివశంకరాచారి, ప్రకాష్‌బాబు, హనిమిరెడ్డి, వెంకటేశ్వర్లు, నజీర్, రామలింగయ్య, వీరమణి, అశ్విని, శాంతి, రమేష్, ప్రసాద్, విజయవాడ మేకప్ మెన్ బడేసాబ్ తదితరులున్నారు.

గిరిజనుల ఆరాధ్యదైవం శ్రీసంత్ సేవాలాల్



గారకుంటతండాలో వేడుకల్లో పాల్గొన్న గిరిజన నాయకులు

గరిడేపల్లి : గిరిజనుల ఆరాధ్యదైవం శ్రీసంత్ సేవాలాల్ అని మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ వీరంరెడ్డి శంభిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గారకుంటతండా గ్రామంలో నిర్వహించిన శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ 284వ జయంతి వేడుకల్లో వారు పాల్గొని మాట్లాడారు. గిరిజనుల అభ్యున్నతికి సేవాలాల్ అనేక ఉద్యమాలు చేశారని గుర్తుచేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బాబునాయక్, మీసాల సైదానాయక్, సందీప్‌నాయక్, షాంపుల కుమతి, బాలు, సుధాకర్, రమేష్, నరేందర్, పాపిరెడ్డి, నర్సిరెడ్డి, కోటయ్య, సైదులు, నాగునాయక్, హతిరామ్, హరిచంద్రు తదితరులున్నారు.

భాగ్యరెడ్డి వర్మ వర్ధంతి

సూర్యాపేటటౌన్ : పట్టణంలోని సాయిగౌతమి జూనియర్ కళాశాలలో తెలంగాణ దళిత సంఘ సంస్కర్త భాగ్యరెడ్డి వర్మ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, పీవైఎల్ జిల్లా కార్యదర్శి కునుకుంట్ల సైదులు, నారబోయిన వెంకట్, నాగేందర్ పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనోత్సవం

అర్వపల్లి : మండల పరిధిలోని తిమ్మాపురంలో శనివారం పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్‌ఎంపీపీ మారిపెద్ది భవానిశ్రీనివాస్‌గౌడ్ అన్నదానం చేశారు. అలాగే నల్లగొండ సీడ్‌బాల్స్ విద్యార్థులు సీడ్‌బాల్స్‌ను అందజేసి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మంగమ్మ, చల్లా వేణుధర్‌రెడ్డి, కె.దశరథరామారావు, లింగమూర్తి, సందీప్‌రెడ్డి, మధుసూదన్, కొండల్, వెంకటేష్, రమణ, రమేష్, సీడ్‌బాల్స్ విద్యార్థులు జశ్వంత్, దీక్షిత, హరీందర్ తదితరులు పాల్గొన్నారు.

వైభవోపేతంగా వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

కోదాడఅర్బన్ : పట్టణంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో జగన్మాత శ్రీ గోవిందమాంబ, జగద్గురు శ్రీవీరబ్రహ్మేంద్రస్వామివార్ల కల్యాణాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి ఉత్సవ విగ్రహాలకు పంచామృతాలతో అభిషేకం నిర్వహించి అనంతరం వేదమంత్రాల నడుమ కల్యాణతంతు పూర్తిచేశారు. మహిళలు సామూహిక కుంకుమార్చన చేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు జూకూరి అంజయ్య, తిరపతయ్య, చారి, ఉమామహేశ్వరరావు, భక్తులు పాల్గొన్నారు.

జాతరను రాజకీయం చేయడం శోచనీయం

- ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఉత్తమ్

మేళ్లచెరువు : మహా శివరాత్రి జాతరను రాజకీయం చేయడం శోచనీయమని నల్లగొండ ఎంపీ, టీపీసీసీ మాజీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మహా శివరాత్రి సందర్భంగా మండల కేంద్రంలోని శివాలయంలో నిర్వహించిన అభిషేక కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహా శివరాత్రి జాతర పేరు చెప్పి జాతరకు వచ్చిన రంగుల రాట్నం వారి వద్ద రూ. 14 లక్షలను ఎమ్మెల్యే ఆయన అనుచరులు వసూళ్లు చేశారని ఆరోపించారు. మేళ్లచెరువు మీదుగా ప్యాసింజర్ రైలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఖమ్మం నుంచి మిర్యాలగూడ వరకు రైల్వే సర్వే పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తూ తమ పార్టీ కార్యకర్తలను నిరోధించడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో దీనిపై ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడుతామన్నారు. ఆయన వెంట రామచంద్రయ్య, సైదేశ్వరరావు, తదితరులున్నారు.

మేళ్లచెరువులో పూజలు



మేళ్లచెరువు శివాలయంలో పూజలు చేస్తున్న ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దంపతులు



శివాలయంలో పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సైదిరెడ్డి దంపతులు

మేళ్లచెరువు : మహా శివరాత్రి సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ ఇష్టకామేశ్వరీ సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజామున స్వామివారికి అభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామివారికి ఔపాసన, బలిహరణ, లింగోద్భావకాలమహన్యాస పూర్వక శతరుద్రాభిషేకాలు, పుష్పాలంకరణ, తీర్థప్రసాద వినియోగం నిర్వహించారు. ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి దంపతులు, ఆర్డీఓ వెంకారెడ్డి, ఎంపీపీ కొట్టె పద్మ సైదేశ్వరరావు, తహసీల్దార్ దామోదర్‌రావు, ఎంపీడీఓ ఇసాక్ హుస్సేన్, సర్పంచ్ పి.శంకర్‌రెడ్డి, ఈఓ కొండారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

శ్రీబాలకోటేశ్వరస్వామి జాతర ప్రారంభం



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న పాలేరు ఎమ్మెల్యే ఉపేందర్‌రెడ్డి, తదితరులు

నడిగూడెం : మండల పరిధిలోని వల్లాపురం రెవెన్యూ పరిధిలో మూడు వందల ఏళ్లనాటి శ్రీబాల కోటేశ్వరస్వామి ఆలయంలో శనివారం జాతర ప్రారంభమైంది. ఈ జాతర నాలుగు రోజుల పాటు జరగనుంది. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఖమ్మం జిల్లా పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా జాతరకు హాజరైన భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నాగేశ్వరరావు, ధర్మకర్త ఏలేటి వెంకటేశ్వరరెడ్డి, వల్లాపురం సర్పంచ్ వట్టికూటి చంద్రయ్య, ఆలయ అర్చకులు సంగమేశ్వరప్రసాద్‌శర్మ, ఇంకూరు శేఖర్, నలబోతు చంద్రారెడ్డి, యాజా విష్ణువర్ధన్‌రెడ్డి, సైదులు, అచ్చిరెడ్డి, వెంకట్రాములు, రామనర్సయ్య, రామిని రామిరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్యపరీక్షలు

సూర్యాపేట : సూర్యాపేట పట్టణానికి చెందిన రిటైర్డు మున్సిపల్ ఆర్‌ఐ అనుములపురి నర్సయ్య జ్ఞాపకార్థం లయన్స్ క్లబ్, పద్మశాలీ యువజన సంఘం సంయుక్త ఆధ్వర్యంలో అపోలో డయాగ్నస్టిక్ సెంటర్ సౌజన్యంతో ఆదివారం స్థానిక అంతటి విజయ్ ఫంక్షన్ హాల్‌లో షుగర్, కొలెస్ట్రాల్ టెస్టులను ఉచితంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శనివారం ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడారు. ఈ వైద్య పరీక్షలను ఉదయం 7గంటలకు స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ ప్రారంభిస్తారు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ, పరిసర ప్రాంత ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.